# పగటివేషాలు
## సామాజిక అంశాలు




తాతా రమేశ్ బాబు

# పగటివేషాలు

# సామాజికాంశాలు

## తాతా రమేశ్‌బాబు




ఎ.ఆర్.బుక్స్,
14/161-2, స్టేషన్ రోడ్, గుడివాడ - 521 301.
సెల్ : 9441518715, email : rbtata60@gmail.com
visit: http://tataramesh.blogspot.com

# పగటివేషాలు-సామాజికాంశాలు

తాతా రమేశ్‌బాబు

ప్రచురణ నెం.5
అన్ని హక్కులు రచయితవి

ప్రథమ ముద్రణ : డిసెంబరు,2012

ప్రతులు : 1000

వెల : రూ.60/-

*ముఖచిత్రాలంకరణ* : తాతా రమేశ్‌బాబు
*డి.టి.పి. :* తాతా జానకి

*ప్రచురణ :* ఎ.ఆర్.బుక్స్

*ప్రతులకు:*
తాతా రమేశ్‌బాబు,
14/161-2, స్టేషన్ రోడ్, గుడివాడ - 521 301.
సెల్ : 9441518715, email : rbtata60@gmail.com

ప్రవేశిక.........................................05
1. బుడబుక్కలవేషం.........................................09
2. చాతాది వైష్ణవుల వేషం.........................................12
3. అర్ధనారీశ్వర వేషం.........................................16
4. సోదివేషం.........................................20
5. కాశికావిళ్ళ వేషం.........................................23
6. ఫకీరు సాయిబు వేషం.........................................27
7. గంగిరెద్దుల వేషం.........................................33
8. పాముల వేషం.........................................39
9. మందుల వేషం.........................................43
10. హరిదాసు వేషం.........................................46
11. పిట్టలదొర వేషం.........................................49
12. దేవాంగుల వేషం.........................................53
13. పఠాన్ వేషం.........................................56
14. దేవరపెట్టె వేషం.........................................58
15. సోమయాజులు-సోమిదేవమ్మ వేషం.........................................67
16. వీరబాహుడు వేషం.........................................70
నేపథ్యం.........................................73

# అంకితం



జీవితంలో కరువైన మానవ సంబంధాలన్నిటా
తామై నిలచి, నాకు పంచిన అనురాగమూర్తులు
ప్రముఖ రచయిత **శ్రీ పి.చంద్రశేఖర అజాద్, జానకి** దంపతులకు
**'పగటివేషాలు-సామాజికాంశాలు'**ను
అంకితమిస్తున్నాను.

**తాతా రమేశ్‌బాబు**

# ప్రవేశిక

పగటి కలలు కనొద్దు అంటారు.

పగటి వేషాలు వెయ్యొద్దు అనికూడా అంటారు.

వేషం అంటే మారు రూపం.

'రావణాసురుడు' అనే రాక్షసరాజు జంగందేవర వేషంలో వచ్చి సీతను మాయం చేస్తాడు.

'పూతన' అనే రాక్షసి అందమైన గోపిక వేషంలో వచ్చి బాలకృష్ణుడు నోటికి తన విషస్తనాలను అందిస్తుంది.

'ఇంద్రుడు' గౌతమముని వేషంలో, గౌతముని అర్ధాంగి అహల్య చెంతకు చేరతాడు.

'ధర్మరాజు' సలహాదారుని వేషాన్ని ధరించి 'కంకుభట్టు'గా, 'భీముడు' వంటవాని వేషాన్ని ధరించి 'వలలుడి'గా, 'అర్జునుడు' పేడివాని(ఆడ, మగ కాని) వేషాన్ని ధరించి 'బృహన్నల'గా, 'నకులుడు' అశ్వరక్షక వేషాన్ని ధరించి 'తామ్రగ్రంధి'గా, 'సహదేవుడు' గోరక్షక వేషాన్ని ధరించి 'తంత్రీపాలుడు'గా, 'ద్రౌపది' అలంకరణ పరిచారిక వేషం ధరించి 'సైరంధ్రీ'గా పాండవులు అజ్ఞాతవాసంలో విరాటుని కొలువులో చేరతారు.

పగటివేషాలు వేసే వారిలో చేరి, పోగొట్టుకున్న రాజ్యాన్ని పొందుతాడు రాజకళింగ గంగు. గాయకవేషాలు ధరించిన 'మరాఠీదండు' సింహగడ దుర్గంలో ప్రవేశించి 'శివాజి' మహారాజుకు విజయం అందించాడు. కాకతీయ యుగంలో మహామంత్రి 'యుగంధరుడు', 'పిచ్చి'వేషాన్ని ధరించి 'ఢిల్లీ సుల్తాన్ పట్టుకుపోతాన్' అంటూ 'ఢిల్లీ సుల్తాన్' ను మోసం చేసి ప్రతాపరుద్రదేవుని ఓరుగల్లు సామ్రాజ్య సింహాసనాన్ని సాధించిపెట్టాడు. గ్రీకు చక్రవర్తి 'అలెగ్జాండరు' రాజమాత వేషాన్ని ధరించి, భారతీయ ప్రతాపమూర్తి పురుషోత్తముని ఆస్థానంలో ప్రవేశించాడు.

ప్రజల మనోభావాలు, స్థితిగతులు, తెలుసుకోవడానికి మారువేషాలలో తమరాజ్యం లో సంచరించేవారు రాజులు. అంతరంగికులచే మారు వేషాలు వేయించి శత్రురాజుల గుట్టు మట్లు తెలుసుకునేవారు. ప్రజావినోదం ప్రధానంగా ప్రజల ఆశలకు ఆశయాలకు దర్పణంగా పగటివేషాలు ప్రచారం పొందాయి. నాటి పరిపాలికుల దృష్టికి ప్రజాసమస్యలు తీసుకు రావడంలో ఇవి ఉపయోగపడ్డాయి. 300 వందల ఏళ్ళక్రితం ఒక మైసూరు బ్రాహ్మణుడైన పల్లావఝుల వెంకట్రామయ్య ఆంధ్రప్రదేశ్ వచ్చి గుంటూరు జిల్లా రేపల్లెలో ఉంటూ పగటి వేషాలు నేర్పాడని అంటారు. ఈ ప్రదర్శనలు ఒక్కొక్క ఊళ్లో ఏడు రోజుల నుంచి 70 రోజుల పాటు ఉండేది. ఒక్కొక్క రోజు ఒక్కో వేషం ప్రదర్శించి చివరిరోజున సంభావనలు తీసుకుంటారు.

ఒకప్పుడు 99 వేషాలుగా ఉండి ప్రస్తుతం కొన్ని వేషాలు వేస్తున్నామని, ఇందులో కొన్ని వేషాలు కాలపరిస్థితుల దృష్ట్యా ప్రేక్షకులు వేయనివ్వటం లేదని బిళ్ళపాడు కళాకారులు అంటారు.

## తెలుగు పగటి వేష కళారూపాలు

(సేకరించినవి. సమగ్రం కాదు)

1. భైరాగి వేషం
2. బుడబుక్కల వేషం
3. పఠాను వేషం
4. ఫకీరు వేషం
5. సోమయాజులు-సోమిదేవి వేషం
6. అర్థనారీశ్వర వేషం
7. బ్రాహ్మణవితంతువు వేషం
8. కోమటి వేషం
9. పంతులు వేషం
10. సాతాని వేషం
11. జంగందేవర వేషం
12. భేతాళ వేషం
13. శక్తి వేషం
14. దేవరపెట్టె వేషం
15. ఎరుకలసాని వేషం (సోది)
16. బోగపుసాని వేషం
17. దొమ్మర వేషం
18. కోయ వేషం
19. దాదినమ్మ వేషం
20. గయ్యాళిపెళ్ళాం వేషం
21. కాశికావిళ్ళ వేషం (కాశిప్రయాణం)
22. పిట్టలదొర వేషం
23. వానాలమ్మ వేషం
24. బ్రహ్మంగారితత్వాలు వేషం
25. భట్రాజు వేషం
26. కోమటి-లింగబలిజ వేషం
27. బోడిగాడు వేషం
28. సింగి- సింగడు వేషం
29. దాక్షీకపంతులు వేషం
30. మరాఠీదండు వేషం
31. శారద వేషం
32. పాముల వేషం
33. మందుల వేషం

34. బట్టలఅమ్మకం వేషం
35. రెడ్డి వేషం
36. రాధాకృష్ణ సంవాదం వేషం
37. తహసీల్‌దార్ వేషం
38. చిట్టిపంతులు-పఠానీ వేషం
39. హరిదాసు వేషం
40. మొండిబండవాళ్ళు వేషం
41. గొల్లభామ వేషం
42. జేగంట భాగవతులు వేషం
43. చోడిగాడు వేషం
44. అత్తాకోడళ్ళ సంవాదం వేషం
45. గంటి భాగవతం వేషం
46. రంభ-శుకరుషి వేషం
47. చాత్తాదివైష్ణవ వేషం
48. వీరబాహు వేషం (మాదిగవేషం)
49. దివాను వేషం
50. అవధాని వేషం
51. గంగిరెద్దుల వేషం
52. లంబాడి వేషం
53. దేవాంగుల వేషం (శానాపతుల వేషం)
54. గొల్లబోయుడు వేషం
55. అత్తరుసాయిబు వేషం
56. శిద్దికంచనీ వేషం
57. కారువాసోమయాజుల వేషం
58. వడ్డివుప్పర వేషం
59. కొమ్మదాసరి వేషం
60. కన్నెకైరుడు వేషం
61. బాలెంత వేషం
62. ముదుసలి మొగుడు వేషం
63. దాసరి వేషం
64. వైష్ణవ వేషం
65. మాదిగ వేషం
66. జంతరుపెట్టె వేషం
67. ఎరుకల దాసరి వేషం
68. గంగిరెద్దుల వేషం
69. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేషం
70. అలావు గీతాలవారు వేషం
71. ఆసాది కథలు వేషం
72. కాటి పాపల వాళ్ళు
73. కోటకొండ భాగవతులు
74. గంటా సాయిబులు
75. గారడీ విద్యలు
76. గొల్ల సుద్దులు
77. గొల్ల దాసరులు
78. గొల్ల భాగవతులు
79. ఘంట కాముడు
80. చిందు భాగవతులు
81. చెంచు భాగవతులు
82. డప్పులవారు
83. బహూరూపులు
84. బైరాగి తత్వాలు
85. యక్షగానం
86. రేల పాటలు
87. విప్రవినోదులు
88. వీధి నాటకాలు
89. వీధి భాగవతులు
90. సయ్యాంవారి మార్కండేయ పురాణం
91. చిందు యక్షగానం
92. మహాగారడి
93. కాళికా వేషం
94. సత్యభామ వేషం
95. సంక్రాంతి వేషం
96. దేవర సుంకులమ్మ వేషం
97. పేడి(కొజ్జా) వేషం
98. కాటికాపర్లు
99. గుడ్డిదాసరి వేషం

ఇందులో ఆదిభైరాగి, చాత్తాదివైష్ణవులు, హరిదాసు, ఫకీరులు మతపరమైన వేషాలు. బుడబుక్కలు, సోమయాజి–సోమిదేవమ్మ, బోడిబ్రాహ్మణ, వీరబాహు, గొల్లబోయుడు కోయ, దేవాంగుల, సోదిలు కులపరమైనవి. జంగందేవర, శక్తి, అర్ధనారీశ్వర పురాణపరమై నవి. గంగిరెద్దుల, పాములోళ్ళు జంతుప్రదర్శన పరమైనవి. ఇలా నిత్యజీవితంలో ఉండేవి కొన్ని అయితే పౌరాణికంగా కొన్ని, కల్పితవేషాలు కొన్ని, హాస్యరస ప్రధానంగా కొన్ని పగటి వేషాలు ఉన్నాయి. బుడబుక్కల, సోది, బోడిబ్రాహ్మణ వేషాలు సంభాషణలకు ప్రాధాన్యం ఇస్తే హార్మోనియం, తబలా లాంటి వాయిద్యాలతో యక్షగాన శైలిలో పురాణవేషాలు ఉన్నాయి. కొన్ని కులాల జీవన విధానం తెలుపుతూ ఆ కులాలపై సమాజ అభిప్రాయాలను వెల్లడించే దిశలో కులవేషాలు వేశారు.

ఏమైనా వేషం వెనుక అసలు రూపం తెలుసుకోవాలి. అవి ఇప్పటికీ అన్వయించు కోవచ్చు.

ఈ వేషాల వెనుక ఆనాటి నేపథ్యం ఉంది. పురాణాలు, ఇతిహాసాలు మొదలైన వాటిలోంచి పుట్టుకు వచ్చిన వేషాలు ఆనాటి, ఈనాటి, రేపటి జీవితాన్ని మనకు చూపిస్తాయి. సామాజిక పరిస్థితులు, మనిషిలోపలి విధ్వంసం గురించి చెప్తాయి. ఒక పరమ ప్రయోజన మాశించి మనిషిలో ఆశను కలిగిస్తాయి. మంచివైపు ఆలోచించి, మంచి జీవనానికి దిక్సూచిగా ఉంటాయి.

వేల సంవత్సరాల చరిత్రతో వందల పగటి వేషాలలో కొన్ని అంతరించి పోవచ్చు.మరికొన్ని అంతరించే దశలో ఉండవచ్చు. మరికొన్ని నూతన రూపాన్ని సంతరించుకునే మార్గంలో ఉండొచ్చు.

కొన్ని పాత్రల అవసరం తీరిపోయింది.

కొన్ని పాత్రల సామాజిక మార్పులవల్ల అదృశ్యమైనాయి.

కొన్ని పాత్రల ఆధునిక రూపాలను మనం చూస్తూనే ఉన్నాం.

ఈ నాటి రకరకాల పాత్రలకు, వేషాలకు పగటి వేషాలే మూలం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1390**

* * *

Read other books of Tata Ramesh Babu@

**http://kinige.com/kbrowse.php?via=author&name=Tata+Ramesh+Babu&id=269**